క్లుప్తంగా

గ్రూప్-1 మెయిన్స్‌కు అన్నాచెల్లెలు


ముస్తాఫా


ఫర్హానా

సత్తుపల్లి: గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించిన అన్నాచెల్లెలు మెయిన్స్‌కు అర్హత సాధించారు. సత్తుపల్లి మసీద్‌రోడ్డుకు చెందిన షేక్ ముస్తఫా, షేక్ ఫర్హానా ఇటీవల విడుదలైన గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాల్లో ఈ ఘనత సాధించారు. ముస్తఫా సత్తుపల్లి డీసీసీబీలో క్యాషియర్‌గా పనిచేస్తుండగా, ఫర్హానా మిస్ట్ కళాశాలలో ఎం.ఫార్మసీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈ సందర్భంగా వీరి తండ్రి షేక్ సత్తార్ తదితరులు అభినందించారు.

నేటి నుంచి రాజమాతంగి యాగం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని విశ్వహరిహర పీఠంలో బుధవారం నుంచి శనివారం వరకు శ్రీరాజ మాతంగి సహిత భైరవయాగం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పెద్దింటి సూర్యనారాయణ మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు.

విద్యార్థినికి వితరణ


ల్యాప్‌టాప్ అందజేస్తున్న రాణి

మధిర: నిరుపేద కుటుంబానికి చెందిన ఒక విద్యార్థినికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి ల్యాప్‌టాప్‌ను మంగళవారం వితరణగా అందజేశారు. మండలంలోని మల్లవరానికి చెందిన గొల్లమందల స్వర్ణ ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తోంది. ఈ మేరకు చదువు నిమిత్తం స్వర్ణ ల్యాప్‌టాప్ అవసరం ఉండగా రాణి గ్రామంలో ఉన్న తన భర్త నాగేశ్వరరావు స్మారక స్థూపం వద్ద రూ.40వేలు విలువచేసే ల్యాప్‌టాప్‌ను అందజేశారు.

పుస్తకాల పంపిణీ


పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

కారేపల్లి: కారేపల్లి ఆర్‌సీఎం చర్చిలో విద్య వికాస మహోత్సవం సందర్భంగా పేద విద్యార్థులకు మంగళవారం నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్స్ కనపర్తి ప్రకాశ్, కొమ్ము ఆంటోని, ప్రసాద్, కేజీబీఓ ఎస్‌ఓ ఝాన్సీ సౌజన్య, నిర్మలా హైస్కూల్ ప్రిన్సిపాల్ పినీల, కందుల ప్రసాద్, ఎజ్జు సునీత, అనిత, వినోద, ఉమారాణి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్ష పదవికి రాజీనామా

బోనకల్: మండలంలోని రావినూతల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బందం తిరపతిరావు మంగళవారం తన పదవికి, పార్టీకి రాజీనామ చేసినట్లు తెలిపారు. ఇటీవల పార్టీలో జరుగుతున్న విషయాలకు కలతచెంది రాజీనామా చేసి మండలాధ్యక్షుడు చేబ్రోలు మల్లిఖార్జున్‌కు రాజీనామ పత్రం అందించినట్లు తెలిపారు. తాను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంట నడుస్తానన్నారు.

బాధితురాలికి సాయం

ఎర్రుపాలెం: మండలంలోని నారాయణపురంలో కన్నా హనుమాయమ్మ పూరిల్లు పూర్తిగా దగ్ధమవడంతో బాధితురాలికి బీజేపీ మండలాధ్యక్షుడు ముక్కపాటి శ్రీనివాసరావు బియ్యం, దుప్పట్లు, కూరగాయాలు, పాలు, నగదు సాయం చేశారు. నాయకులు మిర్యాల నాగేశ్వరరావు పుప్పాళ్ల చంద్రమౌళేశ్వరరావు, దేవరకొండ కోటేశ్వరరావు, మల్లెల మోహన్‌రావు, శివమణిరెడ్డి, రామకృష్ణ, వేమా ఏడుకొండలు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడు మృతి


సర్వరాజ్ అలీ(ఫైల్)

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణానికి చెందిన శతాధిక వృద్ధుడు మాజీ పటేల్ సర్వరాజ్ అలీ(102) మృతి చెందారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె.రఫీ మేనమామ సర్వరాజ్ అలీ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. పటేల్ పట్వారీ వ్యవస్థ ఉన్న సమయంలో కొత్తగూడెం నియోజకవర్గంలోని పెనుగడప పోలీస్ పటేల్‌గా ఆయన పని చేశారు. అలీకి ఆరుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈయన మృతి పట్ల ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కౌన్సిలర్లు సంతాపం వ్యక్తం చేశారు.

'కంటి వెలుగు'కు సర్వం సిద్ధం

- నేడు లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం కేసీఆర్
- రేపటి నుంచి పీహెచ్‌సీల వారీగా పరీక్షలు
- వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందికి పూర్తయిన శిక్షణ


సత్తుపల్లిలో సామగ్రి అందజేస్తున్న డాక్టర్ అవినాష్



తనికెళ్ల రైతు వేదికలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్న సిబ్బంది

సత్తుపల్లిటౌన్/కొణిజర్ల: ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమానికి వైద్య, ఆరోగ్య శాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. సత్తుపల్లి డివిజన్‌లో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. అంధత్వ నివారణే లక్ష్యంగా అందరికి నేత్ర పరీక్షలు చేసేందుకు యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఈ నెల 18న ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. కాగా, కల్లూరు డివిజన్‌లోని తల్లాడ మండలం పినపాకలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య 19న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇందుకోసం కంటి వెలుగు సామగ్రి, కళ్ల అద్దాలు, కరపత్రాలు, ఫ్రేమ్‌లు, ఆటోరిఫ్రాక్టర్ టేబుళ్లు క్షేత్ర స్థాయికి చేర్చారు.

సిబ్బందికి శిక్షణ..

డివిజన్‌లోని సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఏన్కూరు మండలాల్లోని 3,73,429 మంది జనాభాకు గాను 186 శిబిరాలలో 17 బృందాలతో కంటి పరీక్షలు నిర్వహించనున్నారు. దీని కోసం వైద్యశాఖ అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. గ్రామాలు, మున్సిపాల్టీల్లో వార్డు వారిలో ఏరోజు ఏ శిబిరం ఎన్ని టీంల నిర్వహణ తదితర వివరాల షెడ్యూల్ సిద్ధం చేశారు. అదే విధంగా పరీక్షలకు వచ్చే ప్రతి ఒక్కరి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్‌తో పాటు ఏఎన్‌ఎంలకు శిక్షణ నిర్వహించారు.

విస్తృతంగా అవగాహన..

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య శాఖ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించారు. ఈ శిబిరాలలో ప్రతి బృందంలో వైద్యాధికారి, ఆప్టమెట్రీస్ట్, డేటాఎంట్రీ ఆపరేటర్, ఇద్దరు పర్యావేక్షకులు, ఇద్దరు ఏఎన్‌ఎంలు, ముగ్గురు ఆశ కార్యకర్తలు ఉంటారు. వీరు నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం శిబిరాలకు వెళ్లి పరీక్షలు చేస్తారు.

కొణిజర్ల మండలంలో రెండు..

కొణిజర్ల మండలం కొణిజర్ల, పెద్దగోపతి పీహెచ్‌సీల పరిధిలో రెండు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. కొణిజర్లలోని రైతు వేదిక భవనం, పెద్దగోపతి పీహెచ్‌సీ పరిధిలో తనికెళ్ల రైతు వేదిక భవనంలో శిబిరాలు ఉండగా, ప్రతీ శిబిరంలో కంటి వైద్య నిపుణులు, ఆప్తమాలజిస్టు, డేటా ఎంట్రీ ఆపరేటర్‌తో పాటు సహాయక సిబ్బంది ఉంటారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించనుండగా, ఇప్పటికే సిబ్బందికి శిక్షణ పూర్తయింది. అలాగే, మంగళవారం ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. రోజుకు 120 నుంచి 150 మందికి చొప్పున, శని, ఆదివారాలు, ప్రభుత్వ సెలవు దినాలు మిగతా రోజుల్లో ఉదయం 9నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.

కల్లూరు డివిజన్‌లో ఇలా....

పీహెచ్‌సీ	జనాభా	శిబిరాలు
గంగారం	90,254	44
వేంసూరు	50,488	26
లంకాసాగర్	59,182	33
కల్లూరు	36,687	14
చెన్నూరు	34,798	17
తల్లాడ	62,440	27
ఏన్కూరు	39,580	25

సద్వినియోగం చేసుకోండి



ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో అన్ని రకాల కంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించబడతాయి. ఉచితంగా కళ్లజోళ్లు అందించబడతాయి. వందరోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో 17 టీమ్‌లతో డివిజన్‌లో 186 శిబిరాలను నిర్వహిస్తాం. ప్రజలందరు సద్వినియోగం చేసుకొని కంటి వెలుగును విజయవంతానికి సహకరించాలి.

– టి.సీతారాం, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ, సత్తుపల్లి

ఏర్పాట్లు పూర్తి చేశాం



కంటి వెలుగు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేశాం. కంటి వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత ఉచిత కళ్లజోడు, నెల రోజులకు సరిపడా మందులు ఇస్తాం. 18 ఏండ్లు నిండిన వారికే పరీక్షలు చేయమన్నారు. కానీ కంటి సంబంధిత వ్యాధులతో ఉంటే చిన్నారులకు సైతం పరీక్షలు చేసే అవకాశం ఉంది. పరీక్షలకు వచ్చే వారు ఆధార్‌కార్డు తీసుకురావాలి.

– కె.రమేష్, వైద్యాధికారి, పీహెచ్‌సీ, పెద్దగోపతి

'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి

మధిర: ఈ నెల 19 నుంచి 31వరకు గ్రామంలో జరిగే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ మేడిశెట్టి లీలావతి కోరారు. మాటూరులో మంగళవారం జరిగిన కంటి వెలుగు అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకటేష్ మాట్లాడుతూ.. రోజుకు 300 మందికి కంటి పరీక్షలు చేస్తారని, ఆహ్వాన పత్రికలు అందుకున్న వారు వారి తేదీల ప్రకారం శిబిరానికి వచ్చి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కుడుముల విజయభాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కృష్ణారెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైద్యాధికారి

నోటీసులు వెనక్కి తీసుకోవాలి


వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

ముదిగొండ: మండలంలో రహదారి విస్తరణ అభివృద్ధి లో భాగంగా ఇంటి యాజమానులకు ఆర్‌అండ్‌బీ అధికారులకు ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలని బాధితులు కోరారు. మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సందర్భంగా బాధితులు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి ప్రతాలను అందించారు. 40 ఏళ్ల క్రితం నిర్మించుకున్న ఇళ్లను అక్రమం అంటూ నోటీసులు ఇవ్వటం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా రహదారి విస్తరణ ఒక వైపు మాత్రమే ఎక్కువ మొత్తంలో తీయటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. అనంతరం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ సమావేశంలో ఎంపీపీ హరిప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్ నాగమణి, డి.టి.కరుణాకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి

కొణిజర్ల: కొణిజర్ల మండల కేంద్రంలోని విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ సూరంపల్లి రామారావు, ట్రాన్స్‌కో ఏఈ సుంకర స్వాతి తెలిపారు. గత నెలలో పెద్దగోపతి ట్రాన్స్‌కో డీఈ కార్యాలయంలో నిర్వహించిన సీజీఆర్ఎఫ్ సమావేశంలో చైర్మన్ సత్యనారాయణ దృష్టికి విద్యుత్ సమస్యను కొణిజర్ల సర్పంచ్ రామారావు తీసుకెళ్లగా ఆయన ఇచ్చిన హామీ మేరకు మూడు ట్రాన్స్‌ఫార్మర్‌లు, 30 విద్యుత్ స్థంభాలు మంజూరు చేశారు. వీటికి సంబంధించిన పనులను వారు మంగళవారం ప్రారంభించారు.

అణగారిన వర్గాలకు అధికారమే లక్ష్యం

తల్లాడ: బీసీ, ఎస్సీ, ఎస్టీల స్వరాజ్యానికే పదివేల కిలో మీటర్ల పాదయాత్ర చేపట్టినట్లు డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని అన్నారుగూడెం, మల్లారం, తల్లాడ మీదుగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా విశారదన్ తల్లాడలో శిలాఫలకం, జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ... అణగారిన, అట్టడుగు కులాలకు అధికారం అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు. పదివేల కిలో మీటర్ల పాదయాత్ర భద్రాద్రి కొత్తగూడెం మీదుగా ఖమ్మం జిల్లాలోకి ప్రవేశించినట్లుగా తెలిపారు. 26 జిల్లాలు కాలినడకు పూర్తి చేసుకొని 27వ జిల్లా ఖమ్మంలో కొనసాగుతుందన్నారు. సబ్బండ కులాలందరినీ కలుపుకొని మన ఓట్లు మనం వేసుకొనే విధంగా చైతన్యం తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, జిల్లా ఇన్‌చార్జ్‌లు ఎస్‌వై గిరి, శంకర్, సంజీవ్, శివ, పుల్లయ్య, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

కొణిజర్ల: అనుమానాస్పదంగా వరిగడ్డి వాము దగ్ధమైన ఘటన మండల పరిధిలోని తనికెళ్లలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పుచ్చకాయల కృష్ణయ్య రెండు రోజుల క్రితం రూ.50 వేలు విలువ చేసే గడ్డిని కొనుగోలు చేసి ఇంటి వెనకాల దొడ్డిలో పెట్టాడు. అకస్మాత్తుగా వరిగడ్డిలో నుంచి పొగలు మంటలు రావడం చూసిన స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించగా సాధ్యం కాలేదు. దీంతో ఫైరింజన్‌కు సమాచారం అందించారు. ఫైరింజన్ వచ్చి మంటలార్పిన అప్పటికే వరిగడ్డి దానిపై కప్పి టార్పాలిన్ పట్టా పూర్తిగా కాలిపోయాయి. రూ.60 వేలు ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు తెలిపాడు

'గులాబీ' తోరణాలతో ముస్తాబు..

సత్తుపల్లిటౌన్: ఖమ్మంలో బీఆర్‌ఎస్ ఆవిర్భావ బహిరంగసభ సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని రింగ్‌సెంటర్, ప్రధాన కూడలిని బీఆర్‌ఎస్ పార్టీ తోరణాలు, ఫ్లెక్సీలతో శోభాయమానంగా అలంకరించారు. దీంతో రింగ్‌సెంటర్ గులాబీ రంగు సంతరించుకుంది.



ఈ-శ్రామ్‌కార్డ్ మెగా క్యాంప్


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని రేజర్ల గ్రామ పంచాయతీలో సర్పంచ్ జక్కుల ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం ఈ-శ్రామ్‌కార్డ్ మెగా క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి కార్మికశాఖ అధికారి ఏసుపాదం, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావులు పాల్గొని ఈ-శ్రామ్ లేబర్‌కార్డు పథకం ప్రయోజనాలను వివరించారు.

ఎన్‌సీసీ పొలిటికల్ అధ్యక్షుడిగా కరుణాకర్


నియామక పత్రం అందజేస్తున్న శ్యాంపాల్

సత్తుపల్లిటౌన్: నేషనల్ క్రిష్టియన్ కౌన్సిల్ జాతీయ పొలిటికల్ వింగ్ అధ్యక్షుడిగా సత్తుపల్లికి చెందిన ఎన్‌సీసీ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్‌ను నియమిస్తూ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాంపాల్ మంగళవారం ఉత్తర్వులు అందించారు. కరుణాకర్ నియామకంపై ఎన్‌సీసీ జనరల్ సెక్రటరీ జయదీప్ నంబూరి, స్టేట్ కో-ఆర్డినేటర్ చిత్తలూరి ప్రసాద్, జయదీప్ ముఖర్జీ అభినందనలు తెలిపారు.

నాయకుల అరెస్ట్

తల్లాడ: లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్‌నాయక్‌ను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ముందుగా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ అక్రమ అరెస్ట్‌లతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ఖమ్మం బహిరంగ సభలో గిరిజనుల డిమాండ్స్‌ను పరిష్కరించే విధంగా ప్రకటించాలని కోరారు. అరెస్ట్ అయిన వారిలో మండలాధ్యక్షుడు గుగులోత్ నాగేశ్వర్‌రావు నాయక్ ఉన్నారు.

సభకు భారీగా తరలిరావాలి


వైరా: మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్


తల్లాడ: తోరణాలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సండ్ర


ఎర్రుపాలెం: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆరూరి రమేష్


కల్లూరు: జెండాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వైరా: నేడు(బుధవారం) ఖమ్మంలో జరిగే బీఆర్‌ఎస్ ఆవిర్భావ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యేలు లావుడ్యా రాములునాయక్, చంటి క్రాంతికిరణ్ పిలుపునిచ్చారు. మంగళవారం వైరా క్యాంపు కార్యాలయంలో వారు మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతితో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, నాయకులు షేక్ లాల్‌మహ్మద్, బీడీకే రత్నం, దార్న రాజశేఖర్, బాణాల వెంకటేశ్వర్లు, కట్టా కృష్ణార్జునరావు, మచ్చా బుజ్జి, వనమా విశ్వేశ్వరరావు, వార్డు కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: నేడు ఖమ్మంలో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ సభను విజయవంతం చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరు రమేష్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావులు కోరారు. మండలంలోని భీమవరం గ్రామంలో నిర్వహించిన కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ప్రచార పోస్టర్లు ఆవిష్కరించారు. పార్టీ మండలాధ్యక్షుడు పంబి సాంబశివరావు మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, పార్టీ మాజీ మండలాధ్యక్షులు శేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు కొండెపాటి సాంబశివరావు, సొసైటీ చైర్మన్ అనుమోలు సాంబశివరావు, ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, యన్నం శ్రీనివాసరెడ్డి, దేవరకొండ రవి, ఇనపనూరి భాస్కర్, కత్తి రవి, తదితరులున్నారు.

తల్లాడ: బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభకు ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మంగళవారం తల్లాడ రింగ్ రోడ్ సెంటర్‌ను ఫ్లెక్సీలు, తోరణాలతో ముస్తాబు చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, రైతుబంధు మండలాధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్‌లాల్, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, జోన్ చైర్మన్ దగ్గుల శ్రీనివాస రెడ్డి, బొడ్డు వెంకటేశ్వర్‌రావు, జీవీఆర్, గుండ్ల వెంకటేశ్వర్లు, తేళ్లూరి రఘు పాల్గొన్నారు.

కొణిజర్ల: నేడు ఖమ్మంలో నిర్వహించే బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వై.చిరంజీవి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ పోట్లకవిత, ఆత్మ చైర్మన్ కోసూరి శ్రీను, బండారు కృష్ణ పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ బహిరంగ సభను మున్సిపాల్టీలోని అన్ని వార్డుల నుంచి ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ పిలుపునిచ్చారు.

జనసమీకరణకు కసరత్తు..

కల్లూరు: ఖమ్మంలో బుధవారం జరగనున్న బహిరంగ సభకు జన సమీకరణపై బీఆర్‌ఎస్ నాయకులు దృష్టి సారించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ మేరకు ఎంపీపీ బీరవల్లి రఘు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాలెపు రామారావులు నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించి జెండాలు పంపిణీ చేశారు. నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు, ఎండీ. ఇస్మాయిల్, సత్రాబు వెంకటేశ్వరరావు, పెడకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, రాచమళ్ల నాగేశ్వరరావు, వల్లపునేని రవికుమార్, ప్రసాద్, కట్టా అర్లప్ప, బొక్కా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఓసీలో భద్రతపై అవగాహన

సత్తుపల్లిరూరల్: కిష్టారం ఓపెన్‌కాస్టులో పని ప్రదేశంలో కార్మికులు, ఉద్యోగుల వ్యక్తిగత బాధ్యతలపై భద్రత అవగాహన పక్షోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మేనేజర్ మొక్కపాటి వెంకటేశ్వరరావు, రక్షణ అధికారి విక్రం బాబు, ఉద్యోగుల బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ నెల 30 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ గద్దె మురళీకృష్ణ, సంక్షేమ అధికారి విజయ్ సందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.


కార్మికులకు అవగాహన కల్పిస్తున్న మేనేజర్ మొక్కపాటి వెంకటేశ్వరరావు

రైతులకు నష్టపరిహారం అందించాలి


నిరసన తెలుపుతున్న సంఘం నాయకులు

వైరారూరల్: గత రెండు సీజన్లలో వైరస్, తెగుళ్ల సోకి మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వైపరీత్యాల కింద మిర్చి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మండలంలోని గొల్లెనపాడు గ్రామంలో మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పంట నష్టంపై సర్వే నిర్వహించి ఎకరానికి రూ. 2 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో అధిక శాతం మిర్చి సాగు చేస్తున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ బుధవారం నిర్వహించే బీఆర్‌ఎస్ బహిరంగ సభలో మిర్చి పంట నష్టపరిహారంపై ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు. కిలారు శ్రీనివాసరావు, అమరనేని వెంకటేశ్వరావు, నల్లమోతు వెంకటనారాయణ, ఆళ్ల శ్రీనివాస్, వెంపటి రాజా, కొణిదేన ధర్మారావు, నల్లమోతు రాజాబాబు, అమరనేని సాంబశివరావు, ఆళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీలో 'కారేపల్లి' విజయం

కారేపల్లి: సంక్రాంతి సందర్భంగా స్థానిక హైస్కూల్ మైదానంలో నిర్వహించిన జూపల్లి వినోద మెమోరియల్ క్రికెట్ టోర్నీలో కారేపల్లి జట్టు విజయం సాధించింది. మంగళవారం జరిగిన ఫైనల్స్‌లో కారేపల్లి-సూర్య తండా జట్లు తలపడగా తొలుత బ్యాటింగ్‌కు దిగిన చేసిన కారేపల్లి జట్టు నిర్ణీత పది ఓవర్లలో 61 పరుగులు చేయగా, సూర్యతండా జట్టు ఆరు వికెట్లు కోల్పోయి 48 పరుగులే చేయడంతో రన్నరప్‌గా నిలిచింది. విజేత జట్టుకు షీల్డ్‌తో పాటు, రూ.15,016, రన్నరప్‌గా నిలిచిన సూర్య తండా జట్టుకు షీల్డ్‌తో పాటు రూ.10,016 నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో చెవుల చందు, జూపల్లి రాము, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.


విజేత జట్టుకు బహుమతి అందజేత

నిర్బంధాలతో ఉద్యమాలను అణచలేరు


కరపత్రాలను ప్రదర్శిస్తున్న నాయకులు

కొణిజర్ల: ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తూ నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను అణచివేయలేరని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ వైరా డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసీమ్ అన్నారు. పార్టీ వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుబ్బగుర్తిలో మంగళవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18న సీఎం కేసీఆర్ ఖమ్మం పర్యటన సందర్భంగా తాము బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించాలని కరపత్రాలు విడుదల చేసినట్లు తెలిపారు. రుణమాఫీ పథకాన్ని ఇంత వరకు అమలు చేయలేదని, తెలంగాణ ఉద్యమంలో అమరుల కుటుంబాలను కేసీఆర్ వదిలేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైరా సబ్ డివిజన్ నాయకులు బాణోత్ రమేష్, పఠాన్ ఖాసీమ్ ఖాన్, గుగులోత్ బాబు, కుమ్మరి గరటయ్య, చల్లా ఉపేందర్, ఇస్లావత్ కృష్ణ, మంగపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.